భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

3, డిసెంబర్ 2025, బుధవారం

భారత్ సమాచార్

# మాటూరులో సజావుగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా :** తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడతలో భాగంగా త్రిపురారం మండలం మాటూరు గ్రామంలో నామినేషన్ల పర్వం నేటితో సజావుగా ముగిసింది. డొంకతండా, బడాయిగడ్డ, రూప్లతండా, మాటూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు మాటూరులోని నామినేషన్ల కేంద్రంలో భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు.

నరేష్ మాట్లాడుతూ.. ప్రక్రియ అంతా ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామంగా భావించే బడాయిగడ్డ సర్పంచ్ స్థానం ఏకగ్రీవం అయినందుకు ఆ గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవం ద్వారా ఎన్నికలలో డబ్బు, మద్యం పంపిణీని నియంత్రించవచ్చని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఇబ్రహీం, రఫీ, రాంబాబు, సురేష్ లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.